ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 26.10.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం పట్ల, అందువల్ల కలుగుతున్న మానవ హననం పట్ల భారతదేశం , జర్మనీలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి.
2. న్యాయవ్యవస్థతో పాటు ఇతర పని ప్రదేశాల్లో మహిళలు ఎక్కువగా పాల్గొనాలని భారత ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ పిలుపునిచ్చారు.
3. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న కొత్త ఢిల్లీలో జర్మన్ విదేశాంగ మంత్రి అన్నాలెనా బేర్‌బాక్‌తో చర్చలు జరిపారు.
4. పశ్చిమాసియాలో, లెబనాన్, సిరియా మధ్య ఉన్న అల్-కా జౌసీ సరిహద్దుపై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు చేసిన దాడిలో ఐదురుగు మరణించారు, పలువురు గాయపడ్డారు.

-------

**INDIA-GERMANY JOINT STATEMENT**

ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం పట్ల, అందువల్ల కలుగుతున్న మానవ హననం పట్ల భారతదేశం, జర్మనీలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. నిన్న న్యూఢిల్లీలో జరిగిన 7వ భారతదేశం-జర్మనీ అంతర్-ప్రభుత్వ సంప్రదింపుల సమావేశం అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్ ఈ విషయం తెలిపారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సమగ్రమైన, న్యాయమైన, శాశ్వతమైన శాంతి స్థాపన జరగవలసిన అవసరం ఉందన్నారు. ప్రపంచ ఆహారం, ఇంధన భద్రతకు సంబంధించి, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న, తక్కువ అభివృద్ధి చెందిన దేశాలకు

సంబంధించి ఉక్రెయిన్‌లో యుద్ధం వల్ల కలిగిన ప్రతికూల ప్రభావాల గురించి కూడా ఇద్దరు నాయకులు అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ ఘర్షణలో అణ్వాయుధాలు వాడరాదని వారు స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి చార్టర్‌లో పొందుపరచబడిన అంతర్జాతీయ చట్టానికి కట్టుబడి ఉండాలని వారు నొక్కి చెప్పారు. ఉగ్రవాదం, హింసాత్మక తీవ్రవాదాన్ని ఇరువురు నేతలు తీవ్రంగా ఖండించారు. పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి, సుస్థిరతలను సాధించేందుకు తాము కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. గత ఏడాది అక్టోబర్ 7న పాలస్తీనా తీవ్రవాద సంస్థ హమాస్ జరిపిన ఉగ్రవాద దాడిని ఇరువురు నేతలూ ఖండించారు.

- ఎన్ ఎస్ డి

PRESIDENT VISIT:

రెండు రోజుల పర్యటనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న ఛత్తీస్ ఘడ్ చేరుకున్నారు. రాయ్ పూర్ లో ఎయిమ్స్ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాలలో జీవించే వారి సంక్షేమం కోసం ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడాలని కోరారు. నిరుపేద వర్గాలకు వైద్య సేవలు అందించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులను కోరారు. గత దశాబ్ద కాలంలో దేశంలో విశ్వజనీన ఆరోగ్య రక్షణ కల్పించడానికి అనేక చర్యలు తీసుకున్నట్లు రాష్ట్రపతి చెప్పారు. కాగా, రాష్ట్రపతి నిన్న మధ్యాహ్నం నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ – NIT 14వ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. నిన్న సాయంత్రం నయా రాయపూర్ లో జరిగిన కార్యక్రమంలో 70 లక్షల మంది మహిళలకు మహాధారి వందన్ యోజన్ 9 వ విడత నిధులను ఆన్ లైన్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె లబ్దిదారులతో ముచ్చటించారు.

NSD

CJI-AIR

న్యాయవ్యవస్థతో పాటు ఇతర పని ప్రదేశాల్లో మహిళలు ఎక్కువగా పాల్గొనాలని భారత ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ పిలుపునిచ్చారు. ఎక్కువ మహిళా ప్రాతినిధ్యం

ఉంటే  మహిళల ప్రత్యక్ష అనుభవాలను ప్రముఖంగా తెలుసుకోవచ్చని, ఇది విభిన్న దృక్కోణాలతో నిర్ణయాధికారాన్ని సుసంపన్నం చేస్తుందని ఆకాశవాణి న్యూస్‌కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో చెప్పారు. దేశవ్యాప్తంగా జిల్లా న్యాయశాఖకు జరిగిన ఓపెన్ రిక్రూట్‌మెంట్ పరీక్షల్లో రిక్రూట్ అయిన వారిలో 50 శాతానికి పైగా మహిళలు ఉన్నారని ప్రధాన న్యాయమూర్తి వెల్లడించారు. ఈ ధోరణి  భవిష్యత్తులో మరింత మంది మహిళలు ఉన్నత న్యాయ స్థానాలకు ఎదగడానికి మార్గం సుగమం చేస్తుందని జస్టిస్ చంద్రచూడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎన్ ఎస్ డి

## JAISHANKAR GERMAN FM

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న  కొత్త ఢిల్లీలో జర్మన్ విదేశాంగ మంత్రి అన్నాలెనా బేర్‌బాక్‌తో చర్చలు జరిపారు. అనేక ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై ఆమెతో విస్తృత చర్చలు జరిపారని సోషల్ మీడియా పోస్టులో ఆయన తెలిపారు. భారత్-జర్మనీల వ్యూహాత్మక భాగస్వామ్యం 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నందున భాగస్వామ్యం మరింత లోతుగా కొనసాగుతోందని అన్నారు. జర్మనీ వైస్ ఛాన్సలర్, ఆర్థిక వ్యవహారాలు, వాతావరణ చర్యల శాఖ మంత్రి రాబర్ట్ హబెక్‌తో కూడా డాక్టర్ జైశంకర్ చర్చలు జరిపారు. వ్యూహాత్మక, ఆర్థికపరమైన సమకాలీన ప్రపంచ సవాళ్లపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

ఎన్ ఎస్ డి

## CDSCO-DRUGS

కేంద్ర ఔషధ ప్రామాణిక నియంత్రణ సంస్థ - CDSCO నాలుగు ఔషధాలను నకిలీ మందులుగా గుర్తించింది. దాదాపు మూడు వేల నమూనాలను పరీక్షించగా, వాటిలో 49 మందులు తక్కువ ప్రభావవంతమైనవిగా గుర్తించినందున వాటిని మార్కెట్ నుంచి తొలగించాలని  ఆదేశించింది. పరీక్షించిన మొత్తం మందులలో దాదాపు 1.5 శాతం మాత్రమే

తక్కువ ప్రభావం కలిగినవిగా గుర్తించారు. భారత ఔషధ నియంత్రణ సంస్థ సిడిఎస్‌సిఒ అధిపతి రాజీవ్ సింగ్ రఘువంశీ నిన్న కొత్తఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

ఎన్ ఎస్ డి

**PM CONDOLENCE**

ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త రోహిణి గాడ్‌బోలే మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. రోహిణి మార్గదర్శక  శాస్త్రవేత్త అని, ఆవిష్కర్త అని ఆయన కొనియాడారు. సైన్స్ ప్రపంచంలోకి  ఎక్కువ మంది మహిళలు రావాలని ఆమె బలంగా కోరుకున్నారని, రోహిణి గాడ్‌బోలే విద్యారంగానికి చేసిన కృషి రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని ప్రధానమంత్రి అన్నారు.

ఎన్ ఎస్ డి

**RANJAN- ANIMAL CENSUS:**

కేంద్రం నిన్న దేశంలో పశుఆరోగ్య భద్రతపై మహమ్మారి నిధి ప్రాజెక్టును, అలాగే 21వ పశుగణన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ మాట్లాడుతూ.. 2030 కల్లా పశువుల్లో పాద, నోటి రోగాలు, బ్రుసులోసిస్ ను నిర్మూలించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. విధాన రూపకల్పనలో పశుగణన అతిపెద్ద భూమిక పోషించగలదని, ఇది పశువుల్లో రోగాలను తగ్గించకలుగుతుందని చెప్పారు. జీ20 మహమ్మారి నిధి ప్రాజెక్టు నుంచి పొందిన నిధులు పశువుల ఆస్పత్రుల అభివృద్ధికి, పెరుగుదలకు సహాయపడతాయని కేంద్రమంత్రి తెలిపారు.

NSD

**ISRAEL-LEBANON**

పశ్చిమాసియాలో, లెబనాన్, సిరియా మధ్య ఉన్న అల్-కా జౌసీ సరిహద్దుపై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు దాడి చేశాయి. ఫలితంగా సరిహద్దును మూసివేశారు. తూర్పు లెబనాన్‌లోని అల్-కా యాక్సిస్‌లో ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు క్షిపణులను

ప్రయోగించాయని వార్తా మాధ్యమాలు తెలిపాయి. మరోవైపు, లెబనాన్ నుండి ప్రయోగించిన రాకెట్ ఉత్తర ఇజ్రాయెల్ డ్రూజ్ పట్టణాన్ని తాకింది. ఈ దాడిలో ఐదుగురు మరణించారని, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది.

- ఎస్ ఎస్ డి

**RAILWAY-SPECAIL TRAIN**

దీపావళి, ఛత్ పూజతో సహా రాబోయే పండుగల దృష్ట్యా, ప్రయాణికుల సౌకర్యార్థం ఉత్తర రైల్వే ఈరోజు నుండి వచ్చే నెల 7వ తేదీ వరకు 195 అదనపు ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. ఈ రైళ్లు ప్రధానంగా కొత్త ఢిల్లీలోని ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్ నుండి దేశంలోని తూర్పు ప్రాంతాలకు బయలుదేరుతాయి. ప్రయాణీకులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని నిర్ధారించడానికి ఈ ఏడాది లక్షా డెబ్బై వేలకు పైగా అదనపు సీట్లు అందుబాటులో ఉంటాయని ఉత్తర రైల్వే జనరల్ మేనేజర్ అశోక్ కుమార్ వర్మ ఆకాశవాణి న్యూస్‌తో చెప్పారు. ఈ ప్రత్యేక రైళ్లలో అన్ రిజర్వ్ డ్ కేటగిరీ ప్రయాణికుల కోసం దాదాపు యాభై నాలుగు వేల అదనపు సీట్లు కేటాయించినట్లు అశోక్ కుమార్ చెప్పారు.

- ఎస్ ఎస్ డి

**MURUGAN-AI:**

ఉత్పాదకతను బలోపేతం చేసేందుకు, పరిపాలనను పెంచేందుకు కృత్రిమ మేధ సాధనాలను ఉపయోగించుకోవాలని కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురగన్ అన్నారు. కృత్రిమ మేధ శక్తితో కూడిన నిర్ణయాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర ప్రభావం చూపించే పరిపాలన రంగాలపై దృష్టి కేంద్రీకరించవచ్చని అన్నారు. సామాజిక మాధ్యమం ఉపయోగం, చలనచిత్ర విక్షణ మూల్యాంకనం, ఫొటో గ్రఫి నైపుణ్య పెంపుదల పై దృష్టి సారిస్తూ మూడు వెబినార్లను తమ మంత్రిత్వ శాఖ నిర్వహించిందని చెప్పారు. మంత్రి మురగన్ 2024 జాతీయ అభ్యాస వారోత్సవ బహుమతి ప్రధాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఐగాట్ ల్యాబ్ కు, అభ్యాస కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.

## EVE. CRICKET - IND NZ

పుణెలో భారత్ తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ తమ రెండో ఇన్నింగ్స్ లో 5 వికెట్లు నష్టపోయి 198 పరుగులు చేసింది. ఈ టెస్టులో న్యూజిలాండ్ 301 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది.  కాగా, మొదటి ఇన్నింగ్స్ లో భారత్ 156 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో న్యూజిలాండ్ కు 103 పరుగుల ఆధిక్యం లభించింది. బెంగళూరులో జరిగిన మొదటి టెస్టు మ్యాచ్ లో 8 వికెట్ల తేడాతో గెలిచిన న్యూజిలాండ్ ఈ పరంపరలో 1-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.

NSD

**PM CONDOLENCE**

Prime Minister Narendra Modi has expressed grief at the demise of noted physicist Rohini Godbole. Mr Modi hailed her as a pioneering scientist and innovator, who was a strong votary of more women in the world of science. He added that Rohini Godbole's academic efforts will continue to guide the coming generations.

**CJI-AIR**

Chief Justice of India Dr. Justice D.Y. Chandrachud has called for greater participation of women in the workplace including judiciary. In an exclusive interview with Akashvani News, he noted that greater female representation highlights the lived experiences of women, enriching decision-making with diverse perspectives.

**[BYTE CJI 1 - IN INTERVIEW FROM 16.14-17.00 MINUTES]**

The Chief Justice highlighted that in the open recruitment examinations for the district judiciary across the country, over 50 percent of the recruits are women. He expressed hope that this trend will pave the way to more women rising to higher judicial positions in the future.

**[Byte CJI 2 -in  interview at 12.35- 1305]**

The interview was broadcast yesterday on Akashvani. It is available on our YouTube channe AIR News Official, website newsonair.gov.in and other social media platforms.

**CDSCO-DRUGS**

Central Drug Standards Control Organisation, CDSCO has flagged select batches of four drugs as spurious. Out of nearly three thousand samples tested, 49 drugs were asked to be recalled as they were found less efficacious. Only nearly 1.5 percent of the total drugs sampled were found to be less efficacious. Talking to media in New Delhi yesterday, Drugs Controller General of India, Rajeev Singh Raghuvanshi said vigilant action and monitoring of drugs by CDSCO has drastically brought down the percentage of less efficacious drugs. <><><>

**RAILWAY-SPECAIL TRAIN**

In view of upcoming festivals, including Diwali and Chhath Puja, Northern Railway will operate 195 additional trips of special trains from today until 7th of next month for the convenience of passengers. These trains will primarily depart for the eastern regions of the country from New Delhi and Anand Vihar railway stations in the National Capital. Talking to Akashvani News, Northern Railway General Manager Ashok Kumar Verma said that more than one lakh seventy thousand additional seats will be available this year to ensure comfortable travel for passengers. He also mentioned that around fifty four thousand extra seats have been added for unreserved category travelers on these special trains.

**[SB- ASHOK KUMAR]**

To manage the increased passenger flow, Mr. Verma said, special waiting areas will be set up at New Delhi and Anand Vihar railway stations, providing passengers with a place to relax after purchasing tickets. He noted that all special trains heading east from New Delhi Railway Station will operate from platform number 16.

**INDIA-GERMANY JOINT STATEMENT**

India and Germany have expressed their deepest concern over the war raging in Ukraine, including its terrible and tragic humanitarian consequences. In the Joint

Statement, following the 7th India-Germany Inter-Governmental Consultations in New Delhi yesterday, Prime Minister Narendra Modi and German Chancellor Olaf Scholz reiterated the need for a comprehensive, just, and lasting peace in line with international law. The two leaders also noted the negative impacts of the war in Ukraine with regard to global food and energy security, especially for developing and least developed countries. They emphasized that the use or threat of use" of nuclear weapons in the conflict is "unacceptable. They stressed the significance of adhering to international law, as enshrined in the UN Charter.

In the Joint Statement, the two leaders also strongly condemned terrorism and violent extremism in all forms. Prime Minister Modi and Chancellor Scholz also called for unified efforts against all terrorist groups, including those designated by the United Nations Security Council (UNSC). The leaders expressed their shared interest in achieving peace and stability in the West Asia region. They unequivocally condemned the terrorist attack by Palestinian armed group Hamas on 7th of October last year. The leaders expressed concern over the large-scale loss of civilian lives and the humanitarian crisis in Gaza. They called for the immediate release of all hostages taken by Hamas and an immediate ceasefire as well as the urgent improvement of access and sustained distribution of humanitarian assistance at scale throughout Gaza. The leaders underscored the need to prevent the conflict from escalating and spilling over in the region. In this regard, they called on all regional players to act responsibly and with restraint. India and Germany stressed the importance of the Indo-Pacific for prosperity and security as well as for addressing global challenges. Both sides also highlighted the importance of freedom of navigation and of unimpeded maritime routes in accordance with International Law, in all maritime domains, including in the Indo-Pacific. In this context, both governments declared their joint intent to conclude a Memorandum of Arrangement regarding mutual logistics support and exchange between the armed forces of India and Germany to further intensify defence and security ties and to establish a basis for provision of mutual logistics support, including in the Indo-Pacific theatre. With a view to deepening cooperation in the Indo-Pacific, Germany will permanently deploy a Liaison Officer in the Information Fusion Centre - Indian Ocean

Region (IFC-IOR) at Gurugram to monitor the marine traffic in IOR. Both leaders stressed the crucial importance of a comprehensive Free Trade Agreement, Investment Protection Agreement and an Agreement on Geographical Indications between the European Union and India. They called for early conclusion of the negotiations.

**ISRAEL-LEBANON**

In West Asia, Israeli warplanes raided the al-Qaa Jousieh border crossing between Lebanon and Syria, resulting in its closure. According to media reports, Israeli warplanes fired four air-to-ground missiles in the Al-Qaa axis in eastern Lebanon. Lebanese Minister of Public Works and Transport Ali Hamieh confirmed that the crossing is now out of service. On the other hand, a rocket fired from Lebanon hit a northern Israel's Druze town. According to reports, at least five people were injured with two being in critical condition. The Israel Defense Forces (IDF) said the strike was part of a barrage that included about 30 rockets, which were launched from Lebanon at locations in the Upper Galilee area. The force said, some rockets were intercepted and hits were identified.

**JAISHANKAR GERMAN FM**

External Affairs Minister Dr. S. Jaishankar held discussions with his German counterpart Annalena Baerbock in New Delhi today. In a social media post, Dr. Jaishankar said they held wide-ranging discussions on a number of regional and global issues. He said that the India-Germany strategic partnership continues to deepen as it enters its 25th year. The External Affairs Minister also held talks with German Vice Chancellor and Economic Affairs and Climate Action Minister Robert Habeck. Both the leaders exchanged views on contemporary global challenges, both strategic and economic.